క్లుప్తంగా

66 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

చింతపల్లిరూరల్: కండ్ల కలకలు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని స్థానిక జూనియర్ కళాశాల వార్డెన్ పసుపులేటి వినాయకరావు తెలిపారు. ఈమేరకు దృష్టి ఐ కేర్ మేనేంజింగ్ డైరెక్టర్ గాలి జగన్ సాయంతో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి, 66 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ శిబిరంలో గాలి జగన్ మాట్లాడుతూ కండ్ల కలకలతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ఏరియా ఆస్పత్రిలో సంప్రదించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

చింతూరు: ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతోమేలు చేకూరుస్తుందని ఏఎస్‌డీఎస్ స్వచ్ఛాంద్రసంస్థ డైరెక్టర్ గాంధీబాబు అన్నారు. చింతూరు మండలం వాలమూరిగొందిలో ప్రకృతి వ్యవసాయానికి వినియోగించే కషాయాల విక్రయ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి తక్కువ పెట్టుబడి అవడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తుందని, భూములు సారవంతంగా ఉంటాయన్నారు.

నేడు సంపంగి గెడ్డ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

డుంబ్రిగుడ: మండలంలో సంపంగి గెడ్డపై రూ.4.70 కోట్లతో చేపట్టనున్న వంతెన నిర్మాణానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ బుధవారం శంకుస్థాపన చేయనున్నట్టు కితలంగి సర్పంచ్ వరబోయిన సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నాలని ఆయన కోరారు.

మణిపూర్ ఘటనలో బాధ్యులను శిక్షించాలి



సమర్థి గులాబి

అరకులోయటౌన్: మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగికదాడికి పాల్పడిన వారిని ఉరితీయాలని మాజీ సర్పంచ్, జిల్లా దిశ ప్రొటెక్షన్ ఫొండేషన్ చైర్మన్ సమర్థి గులాబి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. హింసకు పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రపతి, ప్రధాని స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మణిపూర్ ఆదివాసులకు రక్షణ కల్పించి, శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

నేడు కొండమొదలులో గడపగడపకు మన ప్రభుత్వం

దేవీపట్నం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి నేడు మండలంలో పర్యటించనున్నట్టు ఎంపీపీ కుంజం మురళీ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కొండమొదలు ఆర్అండ్ఆర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

భూ రీ సర్వేతో రైతులకు మేలు



వనుగుపుట్టులో భూ రీ సర్వేను నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ముంచంగిపుట్టు: భూ రీ సర్వే వల్ల గిరిజన రైతులకు ఎంతో మేలు జరిగిందని సర్పంచ్ ఎస్.నరసింగరావు తెలిపారు. ఏనుగురాయి పంచాయతీ వనుగుపుట్టులో మంగళవారం రెవెన్యూ అధికారులు 75 ఎకరాల్లో భూ రీ సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నరసింగరావు మాట్లాడుతూ వనుగుపుట్టు పంచాయతీలో శతశాతం భూ రీ సర్వే జరిగిందని తెలిపారు.సర్వేయర్ వీరయ్య,వార్డు మెంబర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో తగ్గుతున్న పేదరికం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



లబ్ధిదారునికి బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



లబ్బర్తిలో లబ్ధిదారులకు బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

గూడెంకొత్తవీధి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు పేదరికం నుంచి బయటపడేందుకు అవకాశం కలుగుతోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జెర్రెల సచివాలయం పరిధిలో వంతాడపల్లి,నిట్టమామిడిపాలెం, జెర్రెలలో ఆమె మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.మొత్తం 230 గడపలను ఆమె సందర్శించి, వారు చెప్పిన సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గణాంకాలతో వివరించారు. పథకాల అమలుతో పేదరికం తగ్గుతోందని తెలిపారు. విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నాడు–నేడులో పలు పాఠశాలలను తీర్చిదిద్దినట్టు తెలిపారు. పేదవాడి ఇంటికే వైద్యులు వెళ్లేలా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్,దేవుడు, సర్పంచ్ విరోధి నాగరాజు, ఉప సర్పంచ్ చినతల్లి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, గ్రామ పెద్ద అడపా విష్ణుమూర్తి, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రసాద్, అంజి,బుజ్జిబాబు, సత్యనారాయణ,లోవరాజు పాల్గొన్నారు.

పేదల ఆకాంక్షకు అనుగుణంగా పాలన

–ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్

రాజవొమ్మంగి : పేదప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమపాలన అందిస్తున్నారని రంపచోడరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ ఉదయ భాస్కర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పథకాలను అమలు చేస్తూ గిరిజనాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. లబ్బర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలోవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి ఈ నాలుగు సంవత్సరాల్లో దాదాపు రూ.15 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు.

సచివాలయ వ్యవస్థ వల్ల ప్రజలకు జరుగుతున్న మేలును తెలియజేశారు. అనంతరం పథకాల అమలుపై ఆరా తీశారు. లోవోల్టేజీ సమస్యను 20 రోజుల్లో పరిష్కరించాలని ఎమ్మెల్సీ అనంతబాబు ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం జల్‌జీవన్‌మిషన్ కింద ఈ పంచాయతీకి రూ.69 లక్షల మంజూరయ్యాయని, డిసెంబర్ నాటికల్లా ఇంటింటికీ కుళాయిలు వస్తాయని హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రూ.5 లక్షల జెడ్పీ నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వర్షం కురుస్తున్నా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేషంగా ప్రజలు హాజరై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై స్వాగతం పలికారు. గ్రామంలో సుమారు 450 గడపలను వారు సందర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, సర్పంచ్ మిరియాల సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మిరాయల గణలక్ష్మి, ఆవూరి శుభలక్ష్మి, చీడి శివ, సవిరెల చంద్రుడు, ఆదిరాజు, వైస్‌ఎంపీపీలు చంద్రరాణి, రాజేశ్వరి, ఎంపీటీసీలు లోవలక్ష్మి, నిర్మలాదేవి, నాయకులు బొడ్డు వెంకటరమణ, నీలం రామాంజనేయులు, నూకరాజు, కామేష్, కుశరాజు, శాంతకుమారి, వెంకటరమణ, చంద్రరావు, డీటీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఏఈ సురేష్‌కుమార్, వెలుగు ఏపీఎం ఆదినారాయణ, ఉపాధి ఏపీవో సురేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణరావు, సీఐ బాజిలాల్, ఎస్ఐలు గోపీనరేంద్రప్రసాద్, షరీఫ్ పాల్గొన్నారు.

డ్రాపౌట్ విద్యార్థులను బడిలో చేర్పించాలి



మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు

అరకులోయటౌన్: మధ్యలో బడి మానేసిన డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించాలని ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు బడి బయట ఉండరాదని, శతశాతం హాజరు ఉండాలని తెలిపారు. ఇందుకు పాఠశాలల హెచ్ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు డ్రాపౌట్స్ ఉన్న రెండు సచివాలయాలను ఎంపిక చేసుకొని, ఆయా గ్రామాలకు వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా వివాహం చేసుకున్న వారిని కూడా తిరిగి పాఠశాలకు తీసుకురావాలని చెప్పారు.

60 మందికి వైద్య సేవలు



లక్ష్మీపురంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలోని లబ్బూరు పీహెచ్‌సీ పరిధిలో గల లక్ష్మీపురం పంచాయతీ మంగళవారం ఫ్యామీలి డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. లబ్బూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రతాప్ ఆధ్వర్యంలో 60 మందికి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, గణపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ సూపరింటెండెంట్, వైద్యాధికారికి సన్మానం



ఆదిత్య కీర్తి, ప్రసన్నకుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

చింతపల్లి: ఏరియా ఆస్పత్రి పూర్వ సూపరింటెండెంట్ జి.ఆదిత్యకీర్తి విశేష సేవలందించారని ప్రస్తుత సూపరింటెండెంట్ వి.రుక్మిణి అన్నారు.స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఏడాది పాటు సూపరింటెండెంట్‌గా సేవలందించి కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలకు ప్రొఫెసర్‌గా వెళ్లిన ఆదిత్య కీర్తి,బదిలీపై వెళ్లిన ఈఎన్‌టీ వైద్యులు రుత్తల ప్రసన్నకుమార్‌ను మంగళవారం ఏరియా ఆస్పత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రుక్మిణి మాట్లాడుతూ ఆదిత్యకీర్తిని స్ఫూర్తిగా తీసుకొని గిరిజనులకు సేవలందిస్తామని తెలిపారు. వైద్యాధికారులు ఇందిర ప్రియాంక, బి.లావణ్య,భారతి,గౌతమ్,చిన్న పిల్లల వైద్యాధికారులు వికాస్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష స్ఫూర్తితో మెరుగైన సేవలు



చింతపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోరాబు అనూషదేవి



పనసలపాలెంలో ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



వాలసీలో ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

చింతపల్లిరూరల్: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయోత్సవ సభను ఎంపీడీవో ఆశాజ్యోతి అధ్యక్షతన మంగళవారం చింతపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల అధికారులు, వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి 14,500 ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారని తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నాయకత్వంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ ఘనత తహసీల్దార్ లచ్చపాత్రుడు, ఎంపీడీవో ఆశా జ్యోతికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రాజ్‌కుమార్,ఈవోపీఆర్‌డీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

600 మందికి ధ్రువీకరణ పత్రాలు

వై.రామవరం: మండలంలోని పనసలపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 600 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ జర్త కృష్ణారెడ్డి తదితరులు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం కనకరాజు, మాజీ సర్పంచ్ అబ్బాయిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పల్లాల రమణమ్మ, ఈవోపీఆర్డీ మధుసూధన రాజు, పంచాయతీ కార్యదర్శి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని తామరపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మిలు పాల్గొని ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంజం వంశీ,ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

అనంతగిరి: వాలసీ పంచాయతీ సచివాలయంలోని మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ శెట్టి నీలవేణి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గిరిజనులకు వరంగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమంలోని సర్పంచ్ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల సర్వే



మాకవరంలో ఓటర్ల సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

ముంచంగిపుట్టు: ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ పక్కాగా ఓటర్ల వెరిఫికేషన్ సర్వే నిర్వహించాలని తహసీల్దార్ నర్సమ్మ తెలిపారు. మండలంలోని ఏనుగురాయి,మాకవరం,దార్రెల పంచాయతీల్లో జరుగుతున్న ఇంటింట సర్వేను ఆమె మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజూ సర్వే వివరాలు తెలియజేయాలన్నారు. ఈ సర్వేలో బూత్‌లెవల్ ఆఫీసర్లు సీతమ్మ,విజయలక్ష్మి,కనక తదితరలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కళ్లద్దాల పంపిణీ



విద్యార్థినులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున లక్ష్మి

అనంతగిరి: వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా స్థానిక గిరిజన సంక్షేమ బాలికల–2 పాఠశాల విద్యార్థినులకు మంగళవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పారమెడికల్ ఆప్తాలిమిక్ అధికారి(పీఎంవో) కె.లక్ష్మి మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది రెండో విడతలో 460 మంది విద్యార్థులకు, మూడో విడతలో 350 మంది వృద్ధులకు కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు.

మణిపూర్ ఘటనలపై క్రైస్తవుల నిరసన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

అడ్డతీగల: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను ఖండిస్తూ మంగళవారం అడ్డతీగలలో పలువురు క్రైస్తవులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ తాతారావుకు వినతిపత్రం అందజేశారు.

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కోమల్ కుమార్

గంగవరం : తపాలా శాఖ అందిస్తున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజమండ్రి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి.కోమల్ కుమార్ కోరారు. గంగవరం సబ్ పోస్ట్ ఆఫీసును మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పోస్టల్ సేవింగ్స్ పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర ప్రభుత్వం గత రెండు త్రైమాసికాల్లో భారీగా పెంచిందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల కోసం ప్రారంభించిన మహిళ సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో 7.5% వడ్డీ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. పోస్టాఫీసు పొదుపు పథకాలు, బీమా సౌకర్యాలపై గిరిజన ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. చిన్న మొత్తాల పొదుపు పథకాల సేకరణకు 'వన జన ధన్' అనే పేరుతో ప్రారంభించిన 100 రోజుల భారీ ప్రచార కార్యక్రమం ఆగస్టు తొమ్మిది తేదీన ఆదివాసీ దినోత్సవంతో ముగుస్తుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు, దేవీపట్నం, గంగవరం, కూనవరం, మారేడుమిల్లి, నెల్లిపాక, రంపచోడవరం, వరరామచంద్రపురం, వై.రామవరం మండలాల్లో మొత్తం 754 గిరిజన ఆవాసాలలో 85,027 గృహాల్లో కనీసం ఒక చిన్న పోస్టాఫీసు పొదుపు ఖాతా, లేదా బీమా పాలసీ సేకరణ చేయాలన్నది లక్ష్యమన్నారు.

లైన్ షోయింగ్ పద్ధతితో నాట్లు వేస్తే అధిక దిగుబడులు



పాలకొండలో రైతులతో లైన్ షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేయిస్తున్న ప్రసాద్

జి.మాడుగుల: ప్రకృతి వ్యవసాయంలో లైన్ షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం రైతు సాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు యూనిట్ ఇన్‌చార్జి ఎం. ప్రసాద్ తెలిపారు. మండలంలో కోరాపల్లి పంచాయతీ పాలకొండ గ్రామంలో మంగళవారం లైన్ షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన శుద్ధితో పాటు నాట్లు వేసే ముందు బీజామృతంతో నారు శుద్ధి, కొనలు తుంచడం తప్పనిసరిగా చేయాలన్నారు. దీనివల్ల తెగుళ్లు, చీడపీడలను నివారించవచ్చని తెలిపారు. లైన్ షోయింగ్ వల్ల పైరుకు సూర్యరశ్మి, గాలి, నీరు బాగా అందుతుందని చెప్పారు. రైతులు తమ పొలాల గట్లపై బంతి, కంది, అజోల్లా వేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన వివరించారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి



పీఆర్ జేఈకి వినతి పత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు

డుంబ్రిగుడ: మండలంలోని సొవ్వ పంచాయతీ సాగేరి వలస,కమల బంద గ్రామాల్లో మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరయ్యాయని, పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ పీఆర్ జేఈ పి. రాంఅజయ్‌కుమార్‌కు వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రోడ్డు నిర్మాణ విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన సూచన మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు జేఈని కలిశారు. స్పందించిన జేఈ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాక సింహాచలం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా జీడిమామిడి మొక్కల పంపిణీ



వై.రామవరంలో జీడిమామిడి మొక్కలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: మండలంలోని రైతులకు మంగళవారం ఉచితంగా జీడిమామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి వీటిని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరానికి 70 మొక్కల చొప్పున 386 ఎకరాలకు సంబంధించి మండలంలోని 381 మంది రైతులకు మొక్కలు మంజూరైనట్టు చెప్పారు. వీటి పెంపకానికి ఎకరానికి నెలకు రూ.1,165 చొప్పున మూడేళ్ల పాటు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం కనకరాజు, ఎం.నారాయణరావు, ఉపాధిహామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



ఏడీసీ వర్క్‌షాపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

జి.మాడుగుల: అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు గుర్తించి తెలియజేస్తే అవసరమైన మౌలిక వసతులను స్వచ్ఛంద సంస్థ ద్వారా కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, ఏడీసీ జిల్లా ఇన్‌చార్జి రెడ్డి తెలిపారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహిళా పోలీసులు,పోలీస్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,సీడీపీవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో ఏడీసీ వర్క్‌షాపు నిర్వహించారు. 33క్లస్టర్లను ఎంపిక చేసి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఏడీసీ జిల్లా ఇన్‌చార్జీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు గుర్తించి తమకు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సీడీపీవో సూవర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి

హుకుంపేట: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం తెలిపారు. మండలంలోని దుర్గం పంచాయతీ దారగెడ్డ గ్రామాన్ని మంగళవారం సందర్శించి, సమస్యలపై ఆరా తీశారు. జెడ్పీ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు,నాయకులు దూసురు వెంకటరావు,చందన పాత్రుడు, దావీదు,బాబురావు పాల్గొన్నారు.

మణిపూర్ ఆదివాసీలకు న్యాయం చేయాలి

సాక్షి,పాడేరు: మణిపూర్ రాష్ట్రంలోని ఆదివాసీలకు న్యాయం చేయాలని, ఇంతవరకు జరిగిన అరాచకాలపై స్పందించని ప్రధాని నరేంద్రమోడీ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు దీసారి బీమాలమ్మ,కూడా రాధకృష్ణ,అమర్,లక్ష్మణరావు,వై.కుమార్‌లు మంగళవారం పాడేరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ మహిళలపై లైంగిక ఘటన,దాడులను వారు ఖండించారు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ఉండి కూడా మణిపూర్‌లో ఆదివాసీలకు న్యాయం జరగడం లేదన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలి

వీఆర్‌పురం: రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేలా పంటల సాగు చేయాలని ఏవో ఎస్.రఘుకుమార్ అన్నారు.పెదమట్టపల్లి ఆర్‌బీకే పరిధిలోని తమ్మయ్యపేటలో మంగళవారం పొలంబడి నిర్వహించి రైతులకు వరి,అపరాల సాగుపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడమే పొలం బడి ముఖ్యఉద్దేశమన్నారు. అనంతరం గ్రామంలోని వరి నారు మళ్లను ఆయన క్షేత్ర పరిశీలన చేశారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

అరకులోయటౌన్: ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ వేణుగోపాలరావు హెచ్చరించారు. ఆయన మంగళవారం 'సాక్షి'తో మాట్లాడారు. ఇటీవల అరకులోయకు చెందిన ఆనంద్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ క్వార్టర్ పక్కన ఓ గిరిజనేతరుడు నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేశామని, అదే విధంగా అంబేడ్కర్ విగ్రహం పక్కన చదును చేసి, సిమెంట్ ప్లాట్ ఫారం వేసేందుకు సిద్ధం చేస్తుండగా అడ్డుకుని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎవరైన అక్రమ నిర్మాణాలు చేపడితే కేసు నమోదు చేస్తామని తెలిపారు.